ప్రజాశక్తి

శుక్రవారం 29 నవంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

గుడ్లవల్లేరులో రోడ్డుపై ఉన్న ధాన్యం రాసులను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లర్లపై చర్యలు

- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల హెచ్చరిక
- కృష్ణాజిల్లాలో విస్తృతంగా పర్యటన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), గుడివాడ, గుడ్లవల్లేరు, గూడూరు : రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఆ మిల్లులను మూసివేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. మంత్రి మనోహర్ గురువారం కష్ణాజిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పామర్రు, గుడివాడ, గుడ్లవల్లేరు, గూడూరు ప్రాంతాల్లో ఆయన పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. పామర్రు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి కనుమూరు, కొండాయపాలెం, అడ్డాడ గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. ధాన్యం రాశులను పరిశీలించి రైతుల ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంటియు 1262 వరి రకం పంటను మిల్లర్లు తీసుకోవడం లేదని కొంతమంది రైతులు మంత్రి దష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం తప్పనిసరిగా అలాంటి రకం ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దష్ట్యా గతంలో ఉన్న 17 తేమ శాతం నిబంధనను కొంతమేర సడలించామని, కేవలం ఐదు కిలోల తరుగుతో 24 శాతం వరకు తేమశాతం వెసులుబాటు కల్పించామని తెలిపారు. వాహనాలకు జిపిఎస్ వ్యవస్థ లేకపోయినా లారీలు, ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణాకు అవకాశం కల్పించామని, దీని ద్వారా అవసరం మేరకు జిల్లా పరిధి దాటి కూడా వాహనాలను ఉపయోగిం

(మిగతా 2లో)

సాగునీటి సంఘాల ఎన్నికలకు సన్నాహాలు

- కృష్ణాజిల్లాలో 204 సంఘాలు
- 27 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు
- 2318 ప్రాదేశిక నియోజకవర్గాలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యూయుఎ) పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. దీనిలో భాగంగానే డబ్ల్యూయుఎలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో డిసెంబరు 5వ తేదీ నుండి సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభించనుంది. 8వ తేదీ నుండి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. దీంతో క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితాల రూపకల్పనకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం దాదాపు పూర్తి చేసింది. 1999-2004 మధ్యకాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం తొలుత సాగునీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహించింది. తిరిగి రాష్ట్ర విభజన తర్వాత 2015లో ఆ సంఘాలను పునరుద్ధరించింది. అధికార పార్టీ నేతలకు మాత్రమే కమిటీల్లో అవకాశం కల్పించేలా టిడిపి ప్రభుత్వం వ్యవహరించిందని అప్పట్లో వైసిపి ఆరోపించింది. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లాలోని జిల్లాలో 204 సాగునీటి సంఘాలు, 27 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 2318 ప్రాదేశిక నియోజకవర్గాలు (టెరిటోరియల్ కానిస్టిట్యూయెన్సీలు), ఒక ప్రాజెక్టు కమిటీ ఉన్నాయి. ఈ సంఘాలను, కమిటీలను 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది. ఐదేళ్ల కాలపరిమితి ముగియకముందే 2019 సెప్టెంబర్లో వీటిని రద్దు చేసిందని టిడిపి ఆరోపించింది.

ఓటర్ల జాబితా రూపకల్పన

కాల్వల ఆయకట్టు పరిధిలో భూమి విస్తీర్ణం, రైతుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని ప్రాదేశిక నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తారు. వీటికి ఎన్నికయ్యే వారిని నీటి సంఘం సభ్యులు (టిసిలు)గా పరిగణిస్తారు. ఆయకట్టు పరిధిలోని రైతులు టిసిలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈక్రమంలో కాల్వల ఆయకట్టు పరిధిలో వ్యవసాయ భూములున్న రైతుల పేర్లను గుర్తించి రెవెన్యూ యంత్రాంగం ఓటర్ల జాబితాలను రూపొందిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలోని ఆయకట్టు పరిధిలో 12 మంది టిసిలుండగా, 2015లో టిడిపి ప్రభుత్వం ఆరుగురు సభ్యులకు కుదించింది. ఎన్నికైన టిసిలు...డిసి కమిటీని, డిసి కమిటీ ప్రాజెక్టు కమిటీని

(మిగతా 2లో)

తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయండి : కలెక్టర్ డికె.బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా పటిష్టంగా నిర్వహించాలని, ఇందుకుగాను తుది ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ బాలాజీ గురువారం మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఇరిగేషన్ ఏఈలతో సాగునీటి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసి ఒకటి రెండు కాపీలను ఎన్నికలు నిర్వహించే చోట సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. ఒక్కో సాగునీటి సంఘం పరిధిలో ఉన్న టెరిటోరియల్ కాన్స్టిట్యూయెన్సీలకు కలిపి ఒకే వెన్యూ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన మెటీరియల్ సేకరించి సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సాధ్యమైనంతవరకు ఏకగ్రీవం అయ్యేందుకు ఎన్నికల ప్రక్రియ నిబంధనలు ముందుగా శాసనసభ్యులకు, ప్రజాప్రతినిధులకు ముందుగా వివరించాలని సూచించారు. డిఆర్‌ఓ కె.చంద్రశేఖర రావు, కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జల వనరుల శాఖ ఈఈ కె.బాబు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో మహిళా పోలీసు క్రీడాకారులు

పోలీసు సిబ్బంది స్పోర్ట్స్ గేమ్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2024ను గురువారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రారంభించారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఉత్సాహవంతమైన, ఆహ్లాదకర వాతావరణం లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్లో ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. ఇందుకుగాను ఏడు జోన్లుగా సిబ్బందిని విభజించారు. క్రైమ్ అండ్ సిఎస్‌బి జోన్, ఈస్ట్ జోన్, ట్రాఫిక్ జోన్, వెస్ట్ జోన్, సిఎఆర్ అండ్ సిఎస్‌డబ్ల్యు జోన్, రూరల్ జోన్, సిపిఒ స్టాఫ్‌గా ఏర్పడ్డారు. కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్, త్రోబాల్,

(మిగతా 2లో)

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని

30న సిపిఎం రౌండ్‌టేబుల్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ (2వ అంతస్తు)లో రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఇతర వామపక్ష పార్టీల నాయకులు, మేధావులు పాల్గొంటారు.

అజెండాపై చర్చ జరిగేనా?

వార్త 6లో

నేడు విఎంసి కౌన్సిల్ సమావేశం

ముడా చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న మట్టా ప్రసాద్, చిత్రంలో మంత్రి సత్యకుమార్, ముడా వైస్ చైర్మన్, జెసి గీతాంజలి శర్మ తదితరులు

బందరు అభివృద్ధిలో ముడా పాత్ర కీలకం

- మంత్రి సత్య కుమార్ యాదవ్
- చైర్మన్‌గా మట్టా ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం (బందరు) నగరాభివద్ధిలో 'ముడా' పాత్ర గణనీయమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్‌గా మట్టా ప్రసాద్ గురువారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో బాధ్యతలు చేపట్టారు. ముడా వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన మట్టా ప్రసాద్‌ను మంత్రి సత్యకుమార్ అభినందించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల

(మిగతా 2లో)

లారీ ఓనర్స్ అసోసియేషన్‌ను సందర్శించిన మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్‌ను సందర్శించారు. సీబీఐ కేసుల విచారణకు ప్రభుత్వ తరపు నియమితులైన న్యాయవాది కష్ణభూషణ్ చౌదరి కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు మంత్రి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా రవాణా సమస్యలపై లారీ యజమానుల సంఘాల నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలో డీజిల్ ధర పొరుగు రాష్ట్రాలకన్నా ఎక్కువగా ఉందని, డీజిల్ రేటు తగ్గిస్తే అమ్మకాలు ఊపందుకుని, రాష్ట్రానికి రాబడి పెరుగుతుందని వారు మంత్రికి సూచించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కష్ణాజిల్లా లారీ ఓనర్స్ సంఘం అధ్యక్షులు నాగుమోతు రాజా, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, స్టీరింగ్ కమిటీ సభ్యులు పొట్లూరు సాయిబాబా సత్కరించారు.

లింగ సమానత్వంపై 'సేఫ్' అవగాహన

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్ : స్టెప్ అహెడ్ ఫర్ ఎక్వాలిటీ (సేఫ్) గ్లోబల్ 16 డేస్ ఆఫ్ యాక్టివిజం ఉద్యమంలో భాగంగా గురువారం మొగల్రాజపురంలోని పివిపి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. లింగ సమానత, మహిళల హక్కులు, సమాజంలో మహిళలపై హింస నివారణ తదితర అంశాలపై అవగాహన పెంచడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా సేఫ్ వ్యవస్థాపకురాలు గుళ్లపల్లి జ్యోత్స్నకు నివాళులర్పించారు. సేఫ్‌లో ఆమె అంకితభావంతో నిర్వహించిన పాత్ర ఈ ఉద్యమానికి నేటికీ ప్రేరణగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. సేఫ్ బాధ్యులు కె.స్వరూపరాణి ఈ కార్యక్రమం లక్ష్యాన్ని, 16 డేస్ ఆఫ్ యాక్టివిజం ప్రాధాన్యతను వివరించారు. పిబి సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ శివాజీ బాబు మాట్లాడుతూ జ్యోత్స్న సేఫ్ నిర్వహించిన పాత్రను గుర్తుచేశారు. సామాజిక సేవ ప్రాముఖ్యతను వివరించారు. సమానత, భద్రత కలిగిన సమాజం దిశగా అందరూ కలిసికట్టుగా పయనించాలని ఆకాంక్షించారు. డాక్టర్ నీరజ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. సామాజిక ప్రమాణాలు, అవగాహన లోపం, పోషకాహార లోపం వంటి సమస్యలను వివరించారు. గర్భధారణ సమయంలో మహిళల కోసం పోషకాహార సరఫరా ప్రాముఖ్యత గురించి చర్చించారు. ఐలు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వ్యవస్థలో నెలకొన్న హింస, లింగ అసమానత, విద్యా వ్యవస్థలో కెరీరిజం వంటి సమస్యలను వివరించారు. సమాజానికి దీర్ఘకాలికంగా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయాలని కోరారు. గ్లోబల్ లింగ అసమానత గణాంకాలను ప్రస్తావిస్తూ చైతన్యవంతమైన చర్యలకు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఎం.విజయ మాట్లాడుతూ మహిళలు తమ లక్ష్యాలను బలంగా ఏర్పాటు చేసుకోవాలని, అవి సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సుంకర రాజేంద్రప్రసాద్

ఆలోచింపచేసిన కవనవిజయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నేతత్వంలో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యాన కీర్తిశేషులు నాగభైరవ కోటేశ్వరరావు విరచిత 'కవనవిజయం' సాహిత్య రూపకం 515వ ప్రదర్శన గురువారం సిద్ధార్థ ఆడిటోరియంలో ఆద్యంతం హద్యంగా సాగింది. తొలుత సింహాద్రి జ్యోతిర్మయి కవులను సభకు పరిచయం చేశారు. డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ప్రయోక్తగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో సిహెచ్.ఏడుకొండలు(ప్రబంధకవి), నట్టే ప్రసాద్ (భావకవి), కప్పగంతు జయరామయ్య (అభ్యుదయ కవి), ఈదుమూడి ఆంజనేయులు (విప్లవకవి), డాక్టర్ నూనె అంకమ్మరావు (దిగంబరకవి), డాక్టర్ బీరం సుందరరావు (దళితకవి), తేళ్ళ అరుణ (స్త్రీవాద కవయిత్రి), కసుకుర్తి శ్రీనివాసరావు (సినీకవి), నూకతోటి శరత్ బాబు (ప్రజాకవి), ఈదుమూడి జయంతి (నవలారచయిత్రి), బత్తుల బ్రహ్మారెడ్డి (క్లార్క్ సూర్యారావు) కవితాగానం చేసి అలరించారు. సమకాలీన సమాజంపై ప్రముఖ కవుల అక్షర శతఘ్నులతో సభ మార్మోగింది. ఈ సాహిత్య రూపకాన్ని తిలకించిన విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మనువాదంపై పోరాడిన పూలే : కెవిపిఎస్

ప్రజాశక్తి - విజయవాడ : రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయం వద్ద గురువారం మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి నిర్వహించారు. కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు గుండిమెడ క్రాంతి కుమార్, సిఐటియు నాయకులు చంద్రశేఖర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతదేశ మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ప్రారంభించిన సామాజిక యుద్ధాన్ని ఇప్పటికీ కొనసాగాల్సిన అవసరం, ఆవశ్యకత ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శేఖర్, కెవిపిఎస్ నాయకులు కె.వెంకటేశ్వరరావు, ఆదాం, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పోలీసు సిబ్బంది స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ప్రారంభం

డిస్కస్ త్రో, షార్ట్ పుట్, షటిల్ బాట్మింటన్, రన్నింగ్ 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్స్, 1500 మీటర్లు, 4 ఇంటూ 100 మీటర్ల రిలే, 4 ఇంటూ 400 మీటర్ల రిలే తదితర విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. ముందుగా పోలీస్ సిబ్బంది, అధికారుల నుండి పోలీస్ కమీషనర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడల్లో పాల్గొనే వారితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రారంభం సందర్భంగా పావురాలు, బెలూన్లను గాల్లోకి వదిలారు. అనంతరం ప్రారంభ చిహ్నం క్రీడా జ్యోతిని పోలీస్ కమీషనర్ వెలిగించారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు వి.శ్రీనివాసరావు, (ఆర్ఐ సిఎస్‌డబ్ల్యూ), ఎం.తులసి చైతన్య (హెచ్‌సి–2410), డి.నరేష్ బాబు (హెచ్‌సి–2146), శ్రీనివాస్ నాయక్ (ఏఆర్ హెచ్.సి–433), జి.సాబశివరావు, (ఏఆర్‌హెచ్‌సి–306) కె.లక్ష్మి ప్రసన్న (పిసి3240) క్రీడా జ్యోతిని చేతబూని పరుగు మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు తిరుమలేశ్వర రెడ్డి, ఉమామహేశ్వర రాజు, ఎ.బీ.టి.ఎస్.ఉదయరాణి, కష్ణమూర్తి, ఎస్.వి.డి.ప్రసాద్, జి.ఆనంద్ బాబు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి రెట్టింపు ఉత్సాహంతో ఈ క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

బందరు అభివృద్ధిలో ముడా పాత్ర కీలకం

మచిలీపట్నం నగరాభివద్ధిలో, పోర్టు అభివద్ధిలో ముడ పాత్ర గణనీయమైందన్నారు. చైర్మన్‌గా ప్రసాద్ ఈ పదవిని బాధ్యతగా నిర్వర్తించి ఈ ప్రాంత అభివద్ధికి మరింతగా కృషి చేయాలన్నారు. ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ బందరు పోర్టుకు ముడా ద్వారా భూములు సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు. పోర్టు అభివద్ధి ద్వారా జిల్లా రూపురేఖలే మారనున్నాయని చెప్పారు. జిల్లా అభివద్ధిలో ముడా ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో, కూటమి నాయకుల అండతో తన పదవికి వన్నె తెచ్చేవిధంగా బాధ్యతగా పనిచేసి ఈ ప్రాంత అభివద్ధికి కషి చేస్తానని చెప్పారు. బందరు పోర్టును అభివద్ధి చేయడం జిల్లా అభివద్ధిలో భాగస్వామ్యం వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కైకలూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, పెడన శాసనసభ్యులు కాగిత కష్ణప్రసాద్, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, కూటమి పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు సన్నాహాలు

ఎన్నుకుంటాయి.

కాల్వలు, డ్రైన్ల నిర్వహణ కీలకం

ఎన్నికైన కమిటీలు తమ పరిధిలోని కాల్వలు, సాగునీటి డ్రైన్ల మరమ్మతులు, నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు వీటికి అవసరమైన నిధులను విడుదల చేయడం లేదు. భూమి శిస్తు ద్వారా సమకూరిన నిధుల ద్వారా మాత్రమే వీటి నిర్వహణ చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం సమస్యగా మారింది. ఈనేపథ్యంలో ప్రభుత్వం నీటి సంఘాలను ప్రజాస్వామికంగా పునరుద్ధరిచండంతోపాటు శిస్తు వసూలుతో ముడిపెట్టకుండా కనీస నిర్వహణకు సకాలంలో నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఉంది.

ఆయకట్టు ఇలా

బందరు కాల్వ పరిధిలో 1.51 లక్షలు, కృష్ణా ఈస్ట్రన్ బ్యాంకు కెనాల్ (కెఇబి) కింద 1.38 లక్షలు, ఏలూరు కాల్వ కింద 0.64 లక్షలు, రైవస్ కాల్వ కింద 2.17 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఖరీఫ్‌లో 141.72 టిఎంసిలు, వేసవిలో తాగునీరు, రబీ పంటల సాగుకు మరో 28.56 టిఎంసిలు నీరు విడుదల చేయాల్సి ఉంటుంది. నిర్వహణ అస్తవ్యస్తవంగా మారడంతో 170.26 టిఎంసిల నీటిని విడుదల చేసినా కాల్వల శివారు భూములకు నీరందని పరిస్థితి నెలకొంది. మరోపక్క డెల్టాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొద్దిపాటి వర్షాలకే పంట పొలాలు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది.

మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లర్లపై చర్యలు

చుకోవచ్చని అన్నారు. మిల్లర్లు చాలా మంది గతంలో బ్యాంకు గ్యారంటీ చెల్లించలేదని, వారికి 1:2 నిష్పత్తి పద్ధతిలో వేసులుబాటు కల్పించామని చెప్పారు. 24 గంటలలోపే రైతులకు ధాన్యం నగదు వారి ఖాతాలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్.పద్మావతి, ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి వి పార్వతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సజన పాల్గొన్నారు. అలాగే మంత్రి మనోహర్ గుడివాడ, పామర్రు ఎంఎల్‌ఎలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాతో కలిసి బొమ్ములూరు, గుడ్లవల్లేరు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. గుడ్లవల్లేరు ప్రధాన రోడ్లపై ఆరబోసిన ధాన్యపురాసులను పరిశీలించారు. రైతుల ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అధిక తేమశాతం సాకుతో మిల్లర్లు మద్దతు ధరలో కోత విధిస్తున్నారని, దీంతో రైతులు ఎంతో నష్టపోతున్నారని మంత్రి దష్టికి తీసుకువచ్చారు. ధాన్యం విక్రయంలో తలెత్తే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు మంత్రిని కోరారు. ఈ పర్యటనలో గుడివాడ ఆర్డిఓ జి.బాలసుబ్రమణ్యం, స్థానిక నాయకులు యలవర్తి శ్రీనివాసరావు, వాసే మురళీ, బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, తోట చిన్నారి, చాపరాల బాలాజీ, వల్లభనేని వెంకటరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు, ఏవో సునీల్, వైపిసి ప్రసాద్, పోలవరపు వెంకటరావు, పొట్లూరి రవి, వల్లభనేని రంగబాబు, సాయి పాల్గొన్నారు. పెడన ఎంఎల్ఏ కాగిత కష్ణ ప్రసాద్‌తో కలిసి నియోజకవర్గంలోని తరకటూరు, చిట్టిగూడూరు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి,మండల వ్యవసాయాధికారి ఆంజనేయ కుమార్, స్థానిక నాయకులు పోతన స్వామినాయుడు, బేగ్ పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

పటమట శాఖ
పటమట, యం.జి. రోడ్, విజయవాడ -10
ఫోన్ నెం. 0866-2476442
ubin0804240@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పటమట శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింది ఉదహరించిన ఆస్తిని ఆధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు **ది. 13-09-2024** తేది నాటికి బకాయి పడిన సొమ్ము **రూ. 22,41,000/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల నలబై ఒక్క వేయి మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు తిరిగి చెల్లించనందున **ది.13-12-2024** తేది న అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది."ఎక్కడ ఏది ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా " "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన అమ్మబడును.

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ తేలు రాధాకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ IFFCO Tokyo** , యమ్.జి. రోడ్, బెంజ్ సర్కిల్ దగ్గర, విజయవాడ-520010 **2) శ్రీ తేలు రాధాకృష్ణ,** తండ్రి. రామచంద్రరావు, 46-10-29, చిన్న గాంధీ బొమ్మ వీధి, దానవాయిపేట, రాజమండ్రి-533103, ఆంధ్ర ప్రదేశ్ **3) శ్రీ తేలు లావణ్య,** భర్త.రాధాకృష్ణ, 20-16-52, యస్‌యఫ్3, సాయి రమ్య అపార్ట్‌మెంట్స్, బియమ్‌పియస్ రోడ్డు, ప్రసాదంపాడు గ్రామం, విజయవాడ-520008 **4) శ్రీ తేలు రాధాకృష్ణ,** తండ్రి. రామచంద్రరావు, డోర్ నెం.6-139, ఫాట్ నెం.జియ్-4, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి రమ్య రెసిడెన్సి, బియమ్‌పియస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్ **5) శ్రీ తేలు రాధాకృష్ణ,** తండ్రి. రామచంద్రరావు, డోర్ నెం.20-16-52, కరణం వారి వీధి, తుమ్మ లోవ, రాజమండ్రి అర్బన్, ఈస్ట్ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ **6) శ్రీ తేలు లావణ్య,** భర్త.రాధాకృష్ణ, డోర్ నెం.6-139, ఫాట్ నెం.జియ్-4, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి రమ్య రెసిడెన్సి, బియమ్‌పియస్ రోడ్, ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్

స్థిరాస్తి వివరములు: విజయవాడ రూరల్, ప్రసాదంపాడులో శ్రీ తేలు రాధాకృష్ణకు చెందిన శ్రీ సాయి రమ్య రెసిడెన్సీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.జియఫ్-4, డోర్ నెం.6-139, ఆర్.యస్ నెం.74/7 కలిగి మొత్తం 469 చ॥గ॥ల విస్తీర్ణంలో 30 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో కూడిన రెసిడెన్షియల్ ఫ్లాట్, ఫ్లింత్ ఏరియా 680 చ॥అ॥ల, 100 చ॥అ॥ల బాల్కనీ, 135 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 125 చ॥అ॥ల కారు మరియు టూ వీలర్ పార్కింగ్‌కు కలదు. దీనికి హద్దులలో స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** ఉప్పాల లక్ష్మి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** వల్లంటి సరోజిని, దొడ్డి లోకనాదం గార్ల ఆస్తి, **పశ్చిమం:** 30అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరం:** బండి లక్ష్మీకుమారి గారికి చెందిన ఆస్తి. ఫ్లాట్ యొక్క హద్దులు: **తూర్పు:** లిఫ్ట్ మరియు కామన్ కారిడార్ **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర రూ.19,89,000/- **ధరావత్తుధర రూ .1,98,900/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in and https://ebkray.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్, **శ్రీ వికాస్ కుమార్ సింగ్** ను సంప్రదించగలరు. ఫోన్:**7010727336**, **బ్రాంచ్ మెయిల్ ఐడి: ubin0804240@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 26-11-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గంజాయి రహిత జిల్లానే లక్ష్యం

- కృష్ణాజిల్లా ఎస్‌పి ఆర్. గంగాధరరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు సూచించారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఆ కార్యాచరణ ప్రకారం జిల్లాని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కషి చేయాలని సూచించారు. గంజాయి కేసులకు సంబంధించి ఫార్వర్డ్ లింక్, బ్యాక్ వార్డ్ లింకు కనుగొని ముద్దాయిలను అరెస్ట్ చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఎన్‌డిపిఎస్ కేసులలో విచారణ వేగవంతం చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే నిర్జన ప్రదేశాలు, గంజాయి తాగడానికి ఎక్కువగా అవకాశం ఉండే ప్రాంతాలని గుర్తించి ఆప్రదే శాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. అలాగే మహిళలు, పిల్లల సంబంధిత నేరాల విషయంలో పోలీసులు వెంటనే ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కేసుల విచారణ కూడా త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. అదేవిధంగా స్కూల్లు మరియు కళాశాలల్లో అవేర్నెస్ క్యాంపులు నిర్వహించి పిల్లలకు బ్యాడ్ టచ్ మరియు గుడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలు జరక్కుండా నైట్ బీట్ సంఖ్యను పెంచాలని అదేవిధంగా సిసిఎస్ టీమ్స్ కూడా వారు నైట్ బీట్ పెంచాలని సూచించారు. పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరగా ముగించాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు అధికారులు నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ గురించి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధరరావు

రైతుల సమస్యలు పరిష్కరించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - గుడివాడ : రైతు, కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం సినియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, శౌంరి ఉమామహేశ్వరరావులు శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సుందరయ్య భవనంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గుడివాడ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో మంత్రి పర్యటన సందర్భంగా రైతులు, కౌలు రైతుల సమస్యలు, డిమాండ్స్‌పై మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. అలాగే తేమశాతం 25 వరకు దాన్ని పెంచడం జరిగిందని, ధర తగ్గించకుండా రైతుకు డబ్బులు ఇవ్వాలని, రైతు సేవాకేంద్రంలో నిర్ణయించిన తేమశాతమే మిల్లర్లు ప్రామాణికంగా తీసుకోవాలని కోరామన్నారు. సరిపడా రవాణా వాహనాలను ఏర్పాటు చేయాలని, ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, ధాన్యం తోలి 15 రోజులు గడిచినా డబ్బులు జమ కాని వారు ఇంకా ఉన్నారని వెంటనే డబ్బు జమచేయాలని, దిగుమతి ఆలస్యమవుతున్నందున రైతులు వెయిటింగ్ ఛార్జీ రూ.1000లుపైగా చెల్లించవలసిన స్థితి వస్తుందని, మచిలీపట్నం ఏరియాలో పరదాలు పంపిణీ చేసే విధంగా ఈ ఏరియాలో కూడా పరదాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

పోటీతత్వంతో ఉన్నతశిఖరాలు చేరొచ్చు

ప్రజాశక్తి-ఉంగుటూరు : సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాత, ఎన్ఆర్ఐ బొబ్బా వెంకటాద్రి అన్నారు. మండల కేంద్రమైన ఉంగుటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి భూరి విరాళం అందించిన పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్ఆర్ఐ బొబ్బా వెంకటాద్రి గురువారం సందర్శించారు. ఈ సంధర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ దాతల సహాకారంతో నిర్మితమైన భవనంలో మౌలిక వసతులు వినియోగించుకోవడంలో పోటీపడాలని, పోటీ పడటం ద్వారా మాత్రమే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోగలరని అన్నారు. తద్వారా ఉన్నత శిఖరాలను అదిరోహించ గలుగుతారని సూచించారు. తాము రోటరీ కబ్ ద్వారా 200 దేశాల్లో ప్రతి ఏటా 4 వేల కోట్లతో విద్యా, వైద్య సదుపాయాలతో పాటు అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిని అందిపుచ్చుకుని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు సాంకేతిక పరికరాల ద్వారా విద్యను అందించడం కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలని అప్పుడే దాతల అందించిన విరాళాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనిత, ఎపిఎన్ఆర్ టిఎస్ డిప్యూటీ డైరెక్టర్ బి విజయకుమారి, విద్యాకమిటీ చైర్మన్ పులి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ బొబ్బా వెంకటాద్రి

పెండింగ్ జీతాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న వంట బిల్లులు, గౌరవ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు ప్రధానంగా పెండింగ్లో ఉన్న వంట బిల్లులు,జీతాలు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం2పథకం క్రింద మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ క్రింద పెంచిన వంట బిల్లలు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న ధరలకు పైసల లో పెంచిన వంట బిల్లులకు చాలా తేడా ఉందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు ప్రైమరీ తరగతి విద్యార్థులకు15 రూపాయలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 20 రూపాయలు ఇవ్వాలని తెలిపారు.

స్వచ్ఛ సుందర చల్లపల్లి

ప్రజాశక్తి-చల్లపల్లి : వైద్యులు, ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్స్, మహిళలు స్వచ్ఛ సుందర చల్లపల్లి నినాదంతో గురువారం తెల్లవారుఝామున 4:30 గంటలకు జాతీయ రహదారి-216పైకి చేరుకున్నారు. హైవే రోడ్డు శుభ్రం చేశారు. మార్జిన్లో కూరుకుపోయిన వ్యర్థాలు పెకలించి తొలగించారు. మందు బాబులు పగులగొట్టిన సీసా పెంకులు ఏరి తొలగించారు. పూలమొక్కలకు ట్రిమ్మింగ్ చేసి సుందరంగా తీర్చిదిద్దారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ టీ.పద్మావతి, అమెరికన్ మారథాన్ రన్నర్, ఎన్నారై నాదెళ్ల సురేష్, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులకు రాజ్యసభ సీటు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో మత్స్యకారుల సమస్యలు పరిష్కారానికి వారికి సంబంధించిన ప్రతినిధిని రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన అవనిగడ్డలో విలేకరు లతో మాట్లాడుతూ దీర్ఘ కాలంగా పార్లమెంట్లో అపరిచితంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మత్స్యకారుల సమస్యలు పరిష్కరించుకోవడానికి వీలుగా మత్స్యకారుల ప్రతినిధిని ఒక స్థానానికి ఎంపిక చేయాలని కోరారు. రాష్ట్రంలో 40 లక్షల మంది మత్స్యకారులు ఉండగా ఒకరికి కూడా పార్లమెంటులో గాని రాజ్య సభలో గానీ సభ్యత్వం లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు

వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : యంత్రాలతో నూర్చిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయా లని ఏపీ కౌలు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శిశీలం నారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి చల్లపల్లి జాతీయ రహదారిపై నూర్చి ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితులవల్ల అన్నదాతలు ఆందోళన చెందుతు న్నారన్నారు. ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు గుండెల్లో దడలు పుట్టుకొస్తున్నాయన్నారు. జాతీయ రహదారిపై ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. ధాన్యం తడవకుండా పరదాలు కప్పేందుకు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు. ఇప్పటికే జిల్లాలో అనేక గ్రామాల్లో వరి పంటలు యంత్రాలతో కోసిన దాన్యం రోడ్ల పక్కన గుట్టలు గుట్టలుగాపోసి పరదాలు కప్పారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నూర్చిన ధాన్యాన్ని ప్రతి గింజను రైస్ మిల్లర్లకు తరలించే విధంగా యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం

ఆత్కూరు పిఎసిఎస్ వద్ద రైతుల ఆందోళన

అధికారులతో మాట్లాడుతున్న టివి లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-ఉంగుటూరు : తీసుకున్న రుణాలు సంవత్సరంలోపు చెల్లిస్తామని వచ్చిన తమను పిఎసిఎస్‌లో అవకతవకలతో కట్టించుకోలేదని, ఇప్పుడు లక్షకు 35 వేల వడ్డీ కట్టమనడం తగదని రైతులు వాపోయారు. వివరాల ప్రకారం మండలంలోని ఆత్కూరు పిఎసిఎస్‌లో 2010 నుంచి 2021 వరకు జాయింట్ లైబిలీ్టీ (జెఎల్‌జి)గా 35 గ్రూపులు గ్రూపుకు ఒక లక్ష రూపాయలు రుణాలు తీసుకుని వ్యవసాయం సాగు చేస్తున్నారు. పంట చేతికొచ్చిన వెంటనే ఋణాలు తీరుస్తున్నారు. 2021లో పిఎసిఎస్‌లో అవకతవకలు జరిగి 2024 వరకు అధికారులు విచారణలు జరిపారు. కానీ తీసుకున్న రుణాలు చెల్లిస్తామని రైతులు వచ్చినా కట్టించుకోలేదు. ఈ పరిస్థితుల్లో జెఎల్‌జి గ్రూపుల బాధ్యులకు ఋణాలు చెల్లించాలని డిమాండ్ నోటీసులు పంపించారు. నోటీసులు అందుకున్న కౌలు రైతులు గురువారం కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామితో కలిసి పిఎసిఎస్ కు వెళ్లి తీసుకున్న రుణం చెల్లిస్తామని సంవత్సరం లోపు వచ్చినా జరిగిన అవకతవకలు సరిచేసిన తర్వాత కట్టించుకుంటాం అని తిప్పి పంపారన్నారు. కానీ ఇప్పుడు లక్షకు 35 వేల రూపాయలు వడ్డీ కట్టాలని ఏ విధంగా నోటీసులు జారీ చేశారని అధికారులను నిలదీశారు. అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. దీంతో రైతులు మాట్లాడుతూ మేం తీసుకున్న అసలు రుణాలు కట్టించుకుంటే అందరం అప్పు కడతామని, వడ్డీ మేం కట్టలేమని తేల్చి చెప్పారు. దీంతో అధికారులు సమాధానం చెబుతూ తాము ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు బుచ్చి నాయుడు, వంగపండు రామక్రిష్ణ,నిమ్మకూరి ప్రకాశం, కర్నాటి రాఘవులు, సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే జైలే : జడ్జి

ప్రజాశక్తి-నందిగామ: బాల్యవివాహాలకు పాల్పడితే రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించటం జరుగుతుందని నందిగామ సబ్ కోర్టు జడ్జి వి.లక్మీరాజ్యం హెచ్చరించారు. నందిగామ సబ్ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి లక్మీరాజ్యం మాట్లాడుతూ బాల్య వివాహలు చేసేవారికి, ప్రోత్సహించే వారికి బాల్యవివాహాలు నిరోధక చట్టం 2006 ప్రకారం, రెండు సంవత్సరంలు జైలు శిక్ష, లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. 18 సంవత్సరములు లోపు పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే, పోక్సో చట్టం 2012 ప్రకారం కేసు తీవ్రతలను బట్టి, శిక్షించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాల గురించి, ఈ నెల 27 నుండి డిసెంబర్ 5 వరకు అవేర్నెస్ క్యాంపులు పెట్టి, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు, సెక్రెటరీ అద్దంకి మణిబాబు, సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, న్యాయవాదులు గింజుపల్లి రమేష్, ఆజాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, తుళ్లూరి విశ్వేశ్వరరావు, నూతక్కి తారాసింగ్, దున్న కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి లక్ష్మీరాజ్యం

వినూత్నంగా లిటిల్ కిచెన్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: స్థానిక సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్ పాఠశాలలో గురువారం ఘనంగా లిటిల్ కిచెన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల తల్లులు అందరూ వినూత్నంగా పిల్లలకు ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు . ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పిల్లలకు చిన్న వయస్సు నుండే అలవాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది అని తెలిపారు . పిల్లలను ప్రతి రోజు వ్యాయామం చేసేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆయన అన్నారు పిల్లలకు మంచి ఆహార పదార్థాల ప్రాముఖ్యతను ఇలాంటి కార్యక్రమాల కార్యక్రమాల ద్వారా తెలియపరిచాలని పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 పైగా ప్రత్యేకమైన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు ప్రదర్శించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుధా ప్రవీణ తెలిపారు.

ఇఫ్కో ఎమ్‌డి డాక్టర్ అవస్థికి పయనీర్స్ అవార్డు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కోఆపరేటివ్ అలయన్స్ (ఐసీఏ) 2024 రోచ్‌డేల్ పయనీర్స్ అవార్డును ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అవస్థికి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 2001 అవార్డు గ్రహీత అయిన డాక్టర్ వర్గీస్ కురియన్ తర్వాత ఈ అవార్డును అందుకున్న రెండవ భారతీయ పౌరుడు డాక్టర్ అవస్థి అని తెలిపారు. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన ఐసీఏ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐసీఏ అధ్యక్షులు ఏరియల్ గ్వార్కో డాక్టర్ అవస్థికి ఈ అవార్డును ప్రదానం చేశారని తెలిపారు.

కోటి దీపోత్సవం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణం మాగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కోటి దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి వెంకట నాగేశ్వరరావు, హరికుమారి దంపతులు మాగల్లు లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం జరిపించారు. ఆలయానికి తరలివచ్చి వారు దీపాలు వెలిగించి, స్వామిని దర్శించుకున్నారు.

వైసిపికి మాజీ సర్పంచ్ రాజీనామా

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : అన్నేరావుపేట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శెట్టపల్లి వెంకటేశ్వరరా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను వైసిపి మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావుకు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తమ గ్రామానికి మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వైసీపీలో అధికారం చెలాయించిన మండల స్థాయి నాయకులు అడ్డుకున్నారని తెలిపారు. తన భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని పేర్కొన్నారు.

పాస్టర్ ప్రసాదరావు మృతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ చెందిన దైవ సేవకులు రెవరెంట్ పరస శామ్యూల్ వరప్రసాదరావు (95) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారులు ఉన్నారు. నందిగామ మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సైబర్ సిటిజన్ యాప్‌తో సత్ఫలితాలు

తిరువూరు సిఐ గిరిబాబు

ప్రజాశక్తి-తిరువూరు: సైబర్ నేరాల నివారణలో పౌరుల భాగస్వామ్యాన్ని శక్తివంతం చేయడానికి సైబర్ సిటిజన్ యాప్‌పై కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు మంచి సత్ఫలితాలు ఇస్తున్నాయని తిరువూరు సిఐ గిరిబాబు అన్నారు. ఈ యాప్ రాక ముందు తిరువూరు సర్కిల్ పరిధిలో విస్సన్నపేట, గంపలగూడెం, తిరువూరు పోలీస్‌స్టేషన్‌లలో ఒక్కొక్క కేసు చొప్పున సైబర్ కేసులు నమోదయ్యాయని చెప్పారు. మహిళా పోలీసులు ప్రతింటికెళ్లి యాప్ పై అవగాహన కల్పించి 51,322 మంది మొబైల్‌లో సైబర్ సిటిజన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

నూతన బస్సు సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో జగ్గయ్యపేట-బెంగళూరు, అరుణాచలం నూతన సూపర్ లక్సరి బస్సు సర్వీసును గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మిడ్-సైకిల్ మోటార్‌సైకిల్ విభాగంలో గ్లోబల్ లీడర్ అయిన రాయల్ ఎన్‌ఫీల్డ్ నుండి క్లాసిక్ 350 వాహనాన్ని విడుదల చేసినట్లు ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ విభాగం ఇంఛార్జి ఎం .రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడవ దశాబ్దం, 80లలో ఐకానిక్ గోవా మోటో కల్చర్ నుంచి పొందిన ప్రేరణతో, గోవన్ క్లాసిక్ 350ని విడుదల చేసినట్లు తెలిపారు. బొబ్బర్ నుంచి పొందిన స్ఫూర్తితో తయారైన మోటారుసైకిల్‌గా, సంప్రదాయానికి అతీతంగా, స్వేచ్ఛాయుతమైన జీవనశైలిని జరుపుకుంటోందన్నారు. గోవన్ క్లాసిక్ 350 అనేది ప్రత్యేకమైన గోవా మోటో కల్చర్‌ను రూపొందించిన స్వీయ వ్యక్తీకరణ కాలిడోస్కోప్‌కు అనుకరణ అని తెలిపారు. వివరాలకు ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: నూతన అంగనవాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలని నందిగామ ఎంఎల్ఎ,ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నూతనముగా నియమితులైన అంగన్వాడి టీచర్లు, హెల్పర్లలకు నియామక పత్రాలను కూటమి నేతలు, అధికారులతో కలిసి ఆమె అందజేశారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా వారి విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

ఫియోనా సన్‌ఫ్లవర్ ఆయిల్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను నగర మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు సంస్థ బిజినెస్ హెడ్ వినయ్ శ్రీ శ్రీవాస్తవ తెలిపారు. ఎం . జీ.రోడ్డు లోని సంస్థ కార్యాలయంలో ఎర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. భారతీయ గహాలకు నాణ్యత, పోషణ , రుచిని మిళితం చేసే విశ్వసనీయ వంట నూనెను అందించడానికి ఫియోనాకషి చేస్తుందని అన్నారు. సంస్థ బ్రాండ్ అంబాసిడర్ గా కీర్తి సురేష్ ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు.

విజయవాడలో 'దేవకీ నందన వాసుదేవ'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడలో దేవకీ నందన వాసుదేవ చిత్ర యూనిట్ సందడి చేసింది. తన చిత్రాన్ని విజయవంతం చేసిన అఖిలాంధ్ర ప్రేక్షకులకు హీరో అశోక్ గల్లా కృతజ్ఞతలు తెలిపారు. చిన్న చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా నూతనంగా నటించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం విజయవంతం కావడంతో చిత్రం యాత్రలో భాగంగా బెంజ్ సర్కిల్ లోని ట్రెండ్ సెట్ మాల్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ సెన్సేషనల్ హిట్ సాధించిన హనుమాన్ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ అందించిన కథతో దర్శకుడు అర్జున్ జంధ్యాల నిర్మించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం అఖిలాంధ్ర ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో థ్రిల్లర్ అంశాలు ప్రేక్షకులకు మధురానుభూతిని కలిగిస్తున్నాయని తెలిపారు. దేవకి నందన వాసుదేవ చిత్రానికి సంబంధించి తాము చేపట్టిన విజయ యాత్రకు ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. తమ చిత్రానికి తెలుగు రాష్ట్రాల్లో కలెక్షన్స్ విపరీతంగా వస్తున్నాయని అన్నారు. ఈ చిత్రం విజయం తనపై ఎంతో భారం మోపిందని రానున్న చిత్రాలలో మంచి కథలను ఎంపిక చేసుకొని ప్రేక్షకులను అలరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం దర్శకుడు అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ దేవకీ నందన వాసుదేవ చిత్రాన్ని తెలుగు హిట్ చేసినందుకు ఆయన తెలుగు ప్రేక్షకులకు కతజ్ఞతలు తెలియజేశారు. చిత్రాన్ని

విజయవంతం చేసిన ప్రేక్షకులకు కతజ్ఞతలు తెలిపేందుకు నేరుగా థియేటర్స్ కి వెళ్లి వారిని కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. అశోక్ గల్లా నటన చూసి ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని కొనియాడటం సంతోషంగా ఉందన్నారు. కాగా తొలుత గురునానక్ కాలనీలోని సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహానికి అశోక్ గల్లా పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అభిమానులతో కలిసి బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

ఆశలకు రెక్కలు వస్తే...

- సామాన్యులకూ అందుబాటులో విమానయానం
- విమానసంస్థల పోటీతో తగ్గిన రేట్లు
- నాలుగేళ్లలో నాలుగు రెట్లు పెరిగిన ప్రయాణీకులు

ప్రజాశక్తి-గన్నవరం : ఆశలకు రెక్కలొస్తే.. కలలు నిజమైతే.. ఊహా ప్రపంచం ఒళ్లో వచ్చి వాలితే.. ఆ ఆనందమే వేరు. ఇప్పుడు మధ్య తరగతి ప్రజలు ఆ అనుభూతినే ఆస్వాదిస్తున్నారు. గన్న వరం విమా నాశ్రయం నుంచి విమాన సర్వీసులు పెరగడం, అతి తక్కువ ధరకే విమానయానం దేశమంతా ఆఫర్ టికెట్లు లభిస్తుండటంతో ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు చేరువైంది. చౌకధరకే తిరిగొస్తున్నారు.

ఒకప్పుడు ధనిక వర్గాలకే పరిమితమైన విమాన ప్రయాణం ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాబులోకి వచ్చింది. ఎయిర్ వేస్ సంస్థలు మధ్య నెలకొన్న పోటీ కారణంగా విమాన టికెట్ల ధరలు కిందకు దిగి వస్తున్నాయి. దీనికితోడు పెరిగిన ఆదాయ వనరులు, గమ్యస్థానాలకు తొందరగా చేరుకునేందుకు విమాన ప్రయాణం సులువైన మార్గంగా మారింది. ఫలితంగా దేశవ్యాప్తంగా విమాన ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. కోస్తాంధ్రకు విమానయన కేంద్రంగా ఉన్న గన్నవరం ఎయిర్ పోర్టు మాత్రం ప్రయాణికుల పరంగా గణనీయమైన వద్ధిని సమోదుచేస్తోంది. పెరిగిన ప్రయాణికుల ఆదరణ దృష్ట్యా ఇక్కడి విమాన సర్వీసులు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఎయిర్ ఇండియాతో పాటు పలు ప్రైవేట్ ఎయిర్ లైన్ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రయాణికులను ఆకట్టుకునేందుకు విమాన సంస్థలు ఆఫర్లు కూడా ప్రకణిస్తున్నాయి.

నాలుగేళ్లలో నాలుగు రెట్లు : గన్నవరం విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య నాలుగేళ్లలో నాలుగు రెట్లు పెరిగింది. కష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలు ఎక్కువగా విమాన ప్రయాణం వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో రోజుకు 200 నుంచి 300 వరకూ ప్రయాణికులు రాకపోకలు సాగించే విమానాశ్రయంలో ప్రస్తుతం రెండువేల నుంచి 2,500 మంది. ప్రయాణిస్తున్నారు. న్యూఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు. చెన్నై, తిరుపతి, వారణాసి వైజాగ్ లకు గతంలో రూ. 5 వేల నుంచి రూ. 15వేల పైబడి ఉండే టికెట్ ధరలు ప్రస్తుతం (నెలరోజుల ముందుగా బుక్ చేసుకుంటే) రూ. 1,200 నుంచి రూ.5వేలకే అందుబాటులోకి వచ్చాయి. దీనికి తగ్గట్టుగా హైదరాబాద్ విమాన సర్వీసుల సంఖ్య ప్రస్తుతం 36 చేరింది. దీనికితోడు ఈ ఎయిర్ పోర్టును అంతర్జా తీయ విమానాశ్రయంగా ప్రకటించడంతో మరో ఆరు నెలల్లో ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు కూడా ప్రారంభంకానున్నాయి. కొత్త విమాన ప్రయాణికుల అక్యుపెన్సీ రేషియో పెంచుకునేందుక కొత్త ప్రయాణీకులను ఆకట్టుకునేందుకు ఇటీవల విమాన సంస్థలు బంపర్ ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటిస్తు ఇటీవల ఎయిరిండియా ఇచ్చిన మూన్మన్ ఆఫర్ కింద హైదరాబాద్ కు రూ.1200 టికెట్ ధర ప్రకటించడంతో ప్రయాణి నుంచి విశేష స్పందన లభించింది.

చౌకధరల విమాన సంస్థ స్పైస్ జెట్ తరుచూ ఆఫర్లు ప్రకటిస్తూ ప్రహణికులకు మరింత చేరువవుతోంది. హైదరాబాద్, చెన్నై, హైదరాబాద్ రూట్లలో ప్రయాణించే వారికి మూన్మాన్ ఆఫర్ కింద రూ. 1.220 నుంచి రూ. 1800వ విమాన ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. అంతేకాకుండా విమాన ప్రయాణీకులకు హెూటల్స్ బుకింగ్ 50 శాతం వరకు అదనపు డిస్కౌంట్లు కూడా ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆఫర్ ముగిసినా దేశీయంగా నడిపే సర్వీసుల టికెట్లపై 3 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ప్రాంతీయ విమాన సంస్థ ట్రూజెట్ భారీ ఆఫర్లుతో ప్రయాణికుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

కాంస్య పతకం అందుకున్న రెహాన్

జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు రెహాన్ ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి ఇప్పి వ్యక్తి గత విభాగంలో గన్నవరం వికేఆర్ కళాశాల విధార్ది అబ్దుల్ రెహాన్ పాల్గొని ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించినట్లు శిక్షకుడు ధనియాల నాగరాజు గురువారం తెలిపారు. పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రెహాన్‌ను రాష్ట్ర ఫెన్సింగ్ పోటీల పరిశీలకురాలు భవాని, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనాధ్, స్టేట్ కో ఆర్డినేటర్ విశ్వనాధ్ కృష్ణా జిల్లా యస్. జి. యఫ్19 కార్యదర్శి వి. రవికాంత అభినందనలు తెలిపారు.

టిడిపి సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-చల్లపల్లి : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ అన్నారు. చల్లపల్లి తూర్పు వైపు సాయిబాబా గుడి సెంటరులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, టీడీపీ నాయకులు షేక్ సిలార్, రౌఫా, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని తిప్పపాలెం గ్రామంలోని షాలేము ప్రార్ధన మందిరంలో శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు 30 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. గురువారం చర్చి వద్ద జరిగిన కార్యక్రమంలో చలికాలం కావడంతో వద్ధులు చలికి తీవ్రంగా ఇబ్బంది పడతారని ఉద్దేశంతో దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ మాట్లాడుతూ నిరుపేదలకు దాతలు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విలియం కేరి సుకుమార్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వరి నూర్చిన 48 గంటలలోనే ధాన్యాన్ని తరలించాలని, అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శివ నాగేంద్రం, పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వల్లూరుపాలెంలో వరి నూర్చి 15 రోజులు అవుతున్నా ధాన్యం కాటాలు వేయటం లేదని, లారీలు పంపడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా వల్లూరు పాలెంలో వరి నూర్చిన ధాన్యం రాశుల వద్ద ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా1262 రకం వరి ధాన్యం సాగుచేసిన వారికి ఈక్రాప్ నమోదు కూడా చేశారని, అయినప్పటికీ నేడు ఆ ధాన్యం కొనకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ధాన్యం నూర్చి 15 రోజుల నుండి ఆరబెడుతున్నా తేమశాతం 16 నుంచి 17 వరకే ఉన్నప్పటికీ మిల్లర్లు కొనుగోలుకు ముందుకు రాకపోవడం తగదన్నారు.ఒకపక్క తుఫాను వస్తుందని వార్తల నేపథ్యంలో వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సింహాద్రి రాంబాబు, జుజ్జువరపు ఏసోబు, గురువింద పల్లి డేవిడ్, రైతులు సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-కంకిపాడు : గంజాయి, డ్రగ్స్‌కు బానిస లయిన యువతలో మార్పు తీసు కొచ్చి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం హర్షణీయమని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్‌బాబు అన్నారు.

గంజాయి డ్రగ్స్ విక్రయదారుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కట్ చేయాలని నిర్ణయం తీసుకోవడం, మహా సంకల్పం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, అవగాహనా సదస్సులు నిర్వహించడం వంటి చర్యలు గంజాయి, డ్రగ్స్ కట్టడిలో సత్ఫలితాలను ఇస్తాయన్నారు. ఈ సందర్భంగా సామాన్య ప్రజలకు ఎక్కడ గంజాయి, డ్రగ్స్ కనిపించినా, వెంటనే 1972 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన పిలుపిచ్చారు.

ఈవిఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్లకు వేసిన తాళాలు, సీళ్ళు పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద సెక్యూరిటీ, సీసీ కెమెరాలు పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టరులో సంతకం చేసారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసి నివేదిక పంపవలసి ఉంటుంది. ఈ మేరకు కలెక్టర్ ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బోర్‌వెల్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎం గన్నవరం డివిజన్ కార్యాలయంలో మంచినీటి బోర్ వెల్ పనులకు గురు వారం ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ శ్రీరామకష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కీ. శే. మండవ రవీంద్రనాథ్ ఠాగూర్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రామకష్ణ ప్రసాద్ దాతత్వంతో మంచినీటి బోర్వెల్ ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. పార్టీ మండల కమిటీ తరపున దాతకు అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, మోటమరి నాగ బ్రహ్మచారి, సూరగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరరావు, గుండి మెడ ఉదయ భాస్కరరావు, ఆర్టీసీ కష్ణారావు, బాబావాలి పాల్గొన్నారు.

బోర్ పనులు ప్రారంభిస్తున్న ప్రసాద్

గృహ నిర్మాణాల్లో వేగం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని హౌసింగ్ అధికారులు సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో గహ నిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గహ నిర్మాణం వేగం పెంచాలన్నారు. వివిధ నిర్మాణాల దశల్లో స్టేజ్ కన్వర్షన్ పురోగతి సాధించాలన్నారు. వారం వారం సమీక్షిస్తున్నప్పటికీ ఉయ్యూరు, ఘంటసాల, పెడన వంటి మండలాల్లో పెద్దగా పురోగతి లేదని అసంతప్తి వ్యక్తం చేశారు. మరోవైపు గహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చెల్లింపులపై దష్టి పెట్టాలన్నారు తాడిగడప, గుడివాడ మున్సిపల్ పరిధిలో ఫోకస్ పెట్టాలని కమిషనర్లను ఆదేశించారు. మచిలీపట్నం మున్సిపల్ పరిధి రూరల్ మండలాల్లో పురోగతి సాధిస్తే జిల్లా వ్యాప్తంగా ప్రగతి ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ఈ దిశగా కషి చేయాలన్నారు. టెలి కాన్ఫరెన్స్లో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి ఎస్. వెంకట్రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

క్లెయిమ్‌ల పరిష్కారంలో స్టార్ హెల్త్ ముందంజ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతి పెద్ద స్టాండలోన్ రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, క్లెయిమ్ చెల్లింపులో ముందంజలో ఉన్నదని సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 శాఖలు, 76 వేల మంది పైగా ఏజెంట్లు, 8.17 లక్షల మందికి కవరేజీ, 1,350 మంది ఉద్యోగులతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. అన్నారు. వివిధ వర్గాలకు సమగ్రమైన, ఆరోగ్య సంరక్షణ సొల్యూషన్స్‌ను అందించాలన్న లక్ష్యంపై పనిచేస్తుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కంపెనీ గత ఐదేళ్లలో రూ. 3,330 కోట్ల పైగా క్లెయిమ్‌లను చెల్లించింది. అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చే నాలుగు సంవత్సరాల్లో తమ వ్యాపారాన్ని రెట్టింపు చేసుకోవాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. అని తెలిపారు. వైవిధ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన, సరళమైన బీమా సొల్యూషన్స్‌ను స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తోందని సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆటోను ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

పది మందికి గాయాలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైపుల్ రోడ్డు జంక్షన్ సమీపంలో గురువారం రాత్రి ఆర్టీసీ బస్సుకు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో ఎదురుగా వెళ్తున్న ఆటోని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలోని 10 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు పరిశీలించి, కేసు నమోదు చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పిబి సిద్ధార్థలో ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు గురువారం కళాశాలలో జరిగాయి. .ఈ సంబరాలకు ముఖ్యఅతిథిగా ఎకడమిక్ అడ్వైజర్ మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి వలన విద్యార్థులలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, కార్యశీలత పెరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ , కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు మాట్లాడుతూ కళాశాల స్వర్ణోత్సవ సంబరాల సంవత్సరంలోఎన్సిసి దినోత్సవాన్ని అత్యంత క్రమశిక్షణతో నిర్వహించడాన్ని అభినందించారు .ఈ కార్యక్రమంలో ఎన్సిసి క్యాడెట్లు ఆర్మీ ,నేవల్, నేవీ లకు సంబంధించిన వివిధ రకాలైన నమూనాలను తయారు ప్రదర్శనకు ఉంచారు. వజ్ర, విజయంత, విక్రమాదిత్య, అర్జున్, ధనుష్, చేతక్ మొదలైన ట్యాంకులను ఆర్టిలరీ నమూనాలను తయారు చేసి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు .ఈ సందర్భంగా క్యాడెట్లు యుద్ధంలో ఆర్మీ సైనికులు ఏ విధంగా యుద్ధం చేస్తారో తమ విన్యాసాలైనా సెక్షన్ ఫార్మేషన్ ,బంకర్ బ్లాస్టర్ ,సర్క్యూట్ ఎటాక్ ద్వారా కనువిందుగా ఆకర్షణీయంగా ప్రదర్శించారు .వీటిని తిలకించిన సందర్శకులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ,ఎన్సిసి క్రెడిట్లను అభినందించారు .ఈ కార్యక్రమాన్ని కెప్టెన్ విజయ్, లెఫ్టినెంట్ రోహిణి కుసుమ, లెఫ్టినెంట్ వెంకటేష్ ,కెడెట్ ఆఫీసర్ బాలాజీ మొదలైన వారు పర్యవేక్షించారు.

రేపు ఫొటోగ్రఫీ డే

ప్రజాశక్తి-ఎఎన్‌యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 132వ ప్రపంచ విక్టోరియల్ ఫోటోగ్రఫీ వేడుకలు ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహచలం తెలిపారు. ఈ వేడుకల్లో 25 మందికి మెమోరియల్ అవార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ వేడుకలను జర్నలిజం విభాగంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగిన వారికి ఫోటో కాంటెస్ట్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. విజేతలకు బంగారు పతకంతో పాటు నగదు బహుమతులను కూడా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా అందజేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గురువారం అవార్డులు పొందిన వారి వివరాలు ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం .సురేష్ కుమార్, జర్నలిజం విభాగం ఇన్చార్జి డాక్టర్ జె .మధుబాబు, ఫోటోగ్రఫీ కోర్స్ అతిథి అధ్యాపకులు టి. శ్రీనివాస్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ జి. సునీల్ కుమార్ పాల్గొన్నారు.

పలుచోట్ల జ్యోతిరావు పూలే వర్ధంతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జన విజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతినికేతన్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఏషయ్య బాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, బిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెట్ల కామేశ్వరరావు మాట్లాడుతూ విద్య, సమానత్వంపై జ్యోతిరావు పూలే అనేక సాంఘిక ఉద్యమాలు చేశారన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ కార్యదర్శి ఎస్‌కె సర్దార్ సాహెబ్ పాల్గొన్నారు. కొండపల్లిలోని పూలే విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గంగా మధుసూదన్‌రావు పాల్గొన్నారు. **తిరువూరు:** స్థానిక వైసీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, కౌన్సిలర్లు పరస శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్ పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వైసిపి, జనసేన, బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, తన్నీరు నాగేశ్వరరావు, బీసీ సంఘం నాయకులు రాచబంటి సత్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **భవానీపురం:** 43వ డివిజన్ వీఎంసి ఫంక్షన్ హాల్ రోడ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద భవానీపురం బిసి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బెవర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పశ్చిమ వైసిపి ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి, యరడ్ల ఆంజనేయరెడ్డి, ఇర్ఫాన్, పడిగపాటి చైతన్య రెడ్డి, శిరంశెట్టి పూర్ణ పాల్గొన్నారు. 55వ డివిజన్ వించిపేట నైజాం గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనారిటీ సీనియర్ నాయకులు బాజీ బాబా, కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు, గొలగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. **విజయవాడ:** హనుమాన్‌పేటలోని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గన్నే ప్రసాద్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నం రవి, వెల్లంకి సుధాకర్, మద్దినేని ప్రసాద్, మాదాల రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** కాకాని నగర్ కార్యాలయంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక నేతలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. న్యాయవాది దున్న కోటేశ్వరరావు కార్యాలయంలో న్యాయవాదుల సంఘం వైస్ ప్రెసిడెంట్ బలుసుపాటి సురేష్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్ప రాజ్ ఆధ్వర్యంలో మహాత్మ పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

జగ్గయ్యపేటలో...

ఇబ్రహీంపట్నంలో...

తిరువూరులో...

విజయవాడలో...

అజెండాపై చర్చ జరిగేనా..?

- నేడు వీఎంసి కౌన్సిల్ సమావేశం
- అధికార వైసిపికి కత్తిమీద సామే

ప్రజాశక్తి-విజయవాడ: కౌన్సిల్ నిర్వహణ అధికార వైసిపికి కత్తిమీద సాములాగా తయారయింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుంది. ఇప్పటికే కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని ఆయా పార్టీల సభ్యులతో పాటు అధికారులందరికీ సెక్రటరీ సెల్ ద్వారా పంపించడం, అజెండాపై ఏ పార్టీకాపార్టీ చర్చించడంతోపాటు నగర మేయర్, కమిషనర్ కౌన్సిల్‌లో వ్యవహరించాల్సిన అంశాలపై వేర్వేరుగా వీఎంసి ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే డామిడ్ కథ అడ్డం తిరిగినట్లు కౌన్సిల్‌లో అధికార వైసిపి పరిస్థితి తయారయింది. సాధారణ ఎన్నికల తరువాత ప్రస్తుతం జరుగుతున్న కౌన్సిల్ సమావేశం మూడవది. ఈ మూడు సమావేశాల తీరు...అంతకు ముందు మూడేళ్ల కౌన్సిల్ జరిగిన తీరును పరిశీలిస్తే...పూర్తిగా భిన్నంగా తయారయింది. రాష్ట్రంలో రాజకీయ మార్పు చోటు చేసుకోడంతో పాటు కౌన్సిల్‌లోని అధికార వైసిపి సభ్యులు క్రమంగా ఒక్కొక్కరు టిడిపి కూటమి పార్టీల వైపు చేరిపోతుండటం జరుగుతూనే ఉంది. గడిచిన సాధారణ ఎన్నికలకు ముందు వరకు కూడా టిడిపి వైపు నుంచి వచ్చి చేరిన వారితో కలుపుకుంటే వైసిపికి 50 (49+1) మంది వరకు బలం ఉండేది. అలాగే టిడిపికి 13 మంది ఉండగా, (వారిలో కేశినేని శ్వేత రాజీనామా చేయడం) కేవలం 12 మంది మాత్రమే సభ్యులు ఉండే వారు. సిపిఎం తరుపున ఒకరు ఉన్నారు. అయితే ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు విజయవాడ కౌన్సిల్‌పై కూడా ప్రభావం చూపాయి. ప్రస్తుతం టిడిపి కూటమి పార్టీలకు 24 మంది సభ్యుల బలం ఉంది. రాష్ట్రంలో రాజకీయ మార్పు చోటు చేసుకోవడంతోపాటు విజయవాడ నగరంలో ఒక్క ఎమ్మెల్యే కూడా వైసిపికి లేకుండా పోయింది. దీంతో వీఎంసిలో అంతా ఉల్టా అయింది. సాధారణ ఎన్నికలకు ముందు వరకు కూడా గడిచిన మూడేళ్ల కాలంలో కౌన్సిల్ అజెండాపై చర్చకు తావివ్వకుండా...విపక్ష టిడిపి, సిపిఎం సభ్యులను నోరు కూడా ఎత్తనీయకుండా...అవసరమైతే విపక్ష సభ్యులను మార్షల్స్ సాయంతో కౌన్సిల్ హాలు బయట వరకు బలంతంగా ఈడ్చుకుంటూ లాకెళ్లి ఎత్తి పడేసిన ఉదంతాలు అనేకం అని బాధిత సభ్యులు ప్రస్తుతం గుర్తు చేస్తున్న పరిస్థితి లేకపోలేదు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఆడిందే ఆట...పాడిందే పాట అన్న రీతిలో కౌన్సిల్‌లో వైసిపి వ్యవహారం నడిచింది. అజెండాలోని అంశాలను బుల్డోజర్ చేసేవారు. ముందస్తుగానే నిర్ణయించుకున్నట్లు నిమిషాల వ్యవధిలో అజెండాలోని వందల అంశాలను ఆమోదించేసినట్లుగా ప్రకటించుకోవడం, జనగణమన పాడటం జరిగిపోయేది. కనీసంగా అజెండాలోని ఏఏ ప్రజానుకూల అంశాలను ఆమోదించారు...చేసిన తీర్మానాలు ఎన్నింటినీ ప్రభుత్వానికి పంపించారు...వాటిల్లో ఎన్ని అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అక్కడా కూడా ఆమోదం లభించింది.... అనే కనీసమైన సమాచారాన్ని సభ్యులకు తెలిపే సాంప్రదాయం లేకుండాపోయేది. కానీ ఇప్పుడు కౌన్సిల్‌లో ప్రధాన ప్రతిపక్షం టిడిపి మాటే నెగ్గుతూ వస్తుంది. ఏ మాత్రం సహించి ఒక్క అడుగు ముందుకు వేసే పరిస్థితి వైసిపికి లేకుండా పోయింది. ఇప్పుడు (శుక్రవారం) మూడవ సమావేశం జరుగుతుంది. ఎన్నికల అనంతరం ఇప్పటి వరకు జరిగిన రెండు కౌన్సిల్ సమావేశాల తీరు కానీ...ఈ ఐదారు మాసాల వ్యవధిలో అధికారుల వ్యవహారాల్లో, మరీ ముఖ్యంగా ఈ రెండు మాసాల్లో కమిషనర్ ఆలోచనలు, వారి కార్యకలాపాలు అధికార వైసిపి, ముఖ్యంగా మేయర్ పట్ల భిన్నంగా సాగుతున్న వ్యవహారం బహిరంగ రహస్యం. వీఎంసిలోని ఏ ఒక్క విషయంలో కూడా మేయర్‌ను, అధికార వైసిపిని పరిగణలోకి తీసుకొని చర్చించడం కానీ, వారిని కలుపుకొని చేస్తున్న పనులు మచ్చుకైనా కనిపించడం లేదు. ఇటువంటి నేపథ్యంలో అటు వారు చేయరు...ఇటు వీరు చేయరు...మధ్యలో ప్రజలు నలిగిపోవడమే కాక, నగరాభివృద్ధి కుంటుపడుతూ... విధులు-నిధులు వ్యవహారంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని గడిచిన ఈ ఐదు మాసాల పాలనా తీరు స్పష్టం చేస్తుందని చెప్పక తప్పదు.

ప్రజాసమస్యలు చర్చకు వచ్చేనా?

నేడు నగర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వీఎంసిలో కూడా నిధుల కొరత వెంటాడుతూనే ఉంది. ముఖ్యంగాగత సెప్టెంబర్‌లో నగరాన్ని ముంచెత్తిన వరదకు వివిధ రూపాల్లో ప్రజలు సర్వంకోల్పోవడమేగాక, సింగ్‌నగర్, వన్‌టౌన్ తదితర నగరంలోని 32 డివిజన్లలో రహదారులు, డ్రైయిన్లు, మంచినీటి పైపులైన్లు, పార్కులు, ఇలా అనేక రూపాల్లో సుమారు రెండు వందల కోట్ల వరకు నగరపాలక సంస్థకు నష్టం వాటిల్లింది. బాధిత ప్రజలకు వరద సాయం కానీ, దెబ్బతిన్న వాటిని అభివృద్ధి చేయడంకానీ నేటికీ పూర్తి స్థాయిలో జరగలేదు. బుడమేరు వరద శాశ్వత నివారణ చర్యలు చేపట్టాల్సి ఉందని ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అయింది. అలాగే విచ్చల విడిగి పెరిగిపోయిన మద్యం షాపులు, బెల్టు షాపులు, ఏళ్ల తరబడి ఆగిపోయిన స్ట్రామ్ వాటర్ డ్రైయినేజ్ స్కీమ్, వందలాది మంది ఉద్యోగ, కార్మికులకు సిపిఎస్ కింద చెల్లించాల్సిన కోట్లాది రూపాయలు, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, కార్మికుల భర్తీ ఇలా అనేక సమస్యలు ఎదురు చూస్తూనే ఉన్నాయి. ఇటువంటి తరుణంలో జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో ఎంత వరకు అజెండా అంశాలపై చర్చ జరిగేనో అనే సందేహం నగర వాసుల్లో కలుగుతుంది.

అన్నదాతల గుండెల్లో 'తుపాన్'

రోడ్డుపై ధాన్యం ఆరబోస్తున్న రైతు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో రైతులను తుఫాన్ భయం వెంటాడుతోంది. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పడంతో రైతులు కంగారుపడుతున్నారు. యంత్రాల ద్వారా నూర్పులు చేసి ఒడ్డుకు చేర్చిన ధాన్యం తడవకుండా చూసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ముస్తాబాద, సూరంపల్లి, సావర గూడెం, కేసరపల్లి, పురుషోత్తపట్నం గ్రామాల రైతులు ధాన్యం అమ్ముడుపోక దిక్కులు చూస్తున్నారు. గతేడాది సన్న రకం ధాన్యాన్ని ఎగబడి కొనటంతో మంచి డిమాండ్ ఉంటుందన్న ఉద్దేశంతో 90శాతం రైతులు సన్న రకం ఎంచుకుని పండించారు. యంత్రాలతో ధాన్యాన్ని కోతకోసి ట్రాక్టర్లపై తెచ్చి రోడ్ల పక్కన,విశాలమైన స్థలంలో వంద మంది రైతులు కళ్లాలు చేసి పరదాలపై అరబెట్టారు. సుమారు 15 రోజులుగా ధాన్యాన్ని ఎండబెట్టి తేమశాతాన్ని కూడా తీయించారు. 16 నుండి 17 శాతం తేమ ఉన్నప్ప టికి ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని రైతులు చెప్పుతున్నారు. గతేడాది సన్న రకం ధాన్యాన్ని మిల్లర్లు బియ్యం ఆడించి మంచి లాభాలు గడించారని, ఈసారి వెనుకడుగు వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 16 శాతం తేమతో ఉన్నప్పటికీ రూ.1,850కి ఇస్తారా అని అడుగుతున్నారని. ఇదెక్కడి న్యాయమని వాపోతున్నారు. ఇదిలా ఉంటే సుమారు 800 ఎకరాల 1262 రకం ధాన్యం రాశులుగా ఉందని, ఒక్క అధికారి కూడా రాలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాను హెచ్చరికలు నిద్ర లేకుండా చేస్తున్నాయని, రేయింబవళ్లు ధాన్యాన్ని కాపాడు కుంటు గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు మండిపడుతున్నారు. ఎలాంటి ధాన్యా న్నయినా మద్దతు ధరకు కొంటామని ప్రభు త్వం చెబుతుంటే అందుకు తగ్గట్టుగా సిబ్బంది పనిచేయటం లేదని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన విధంగా కొనుగోలు చేయాలి
ఎస్. సాంబశివరావు, రైతు సంఘం

ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతుల నుంచి ధాన్యాన్ని మద్దతు ధరకు మిల్లర్లు కొనుగోలు చేయాలి. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ధాన్యాన్ని పండించారు. యంత్రంతో కోసి 10 రోజులుగా ఎండబెట్టారు. కొంతమంది రైతుల వద్ద 16 తేమ శాతం వచ్చిందని అయినా సిబ్బంది మిల్లుకి పంపటం లేదు. రైతులు కొన్నిచోట్ల రోజుల తరబడి తిరుగుతున్నారు. ముందు నుంచి ఉన్న రైతులదీ అదే పరిస్థితి. వర్షం వస్తే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి.

108 అంబులెన్సులో ప్రసవం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తుమ్మా వీరమ్మకు బుధవారం అర్ధరాత్రి పురిటినొప్పులు రావటంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు. చల్లపల్లి నుంచి 108 అంబులెన్సు సిబ్బంది లక్ష్మీపురం చేరుకుని ఆమెను మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా జీలగలగండి సమీపంలో వీరమ్మకు పురిటి నొప్పులు అధికమ య్యాయి. దీంతో పైలట్ షఫీ, ఆశా వర్కర్ ఎన్.పార్వతి సహకారంతో ఈఎంటీ దాసి బసవ రాజు ప్రసవం చేశారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని మచిలీపట్నం ఆసుపత్రిలో చేర్చారు.

30న పింఛన్లు పంపిణీ : ఎంపిడిఒ

ప్రజాశక్తి-పమిడిముక్కల : డిసెంబరు ఒకటవ తేదీ ఆదివారం అయినందు వలన వద్ధాప్య, వితంతు, వికలాంగు పెన్షన్లను నవంబర్ 30వ తేదీ శనివారం ఉదయం పంపిణీ చేయాలని పమిడిముక్కల మండల అభివద్ధి అధికారి దేవరపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పింఛన్ల కోసం శుక్రవారం రోజు బ్యాంకు నుండి డబ్బులు తీసుకోవాలని, శనివారం పంపిణీ ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో పారిశు ధ్యం, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు తాళ్లూరు వెంకటరమణ, ప్రసాదు, స్వామి, లక్ష్మి పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే మార్గం అనుసరణీయం

పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ ఎరమేష్‌బాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గం అనుసరణీయమని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, జిల్లా వెనుకబ డిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి జి రమేష్ సూపర్నెంట్ అనంతలక్ష్మి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వర రావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జయ గోపాల్ పాల్గొన్నారు. అలాగే గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పార్టీ జిల్లా అధికారులకు నిధి కొల్లూరు వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు ఘంటసాల రాజమోహన్రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** మండలంలోని పోరంకిలో ఎంఎల్ఎ బోడె ప్రసాద్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, కష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర్ బాబు, తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోయా ఆనందప్రసాద్, ఎస్ కె మూన్వర్ భాష, గట్టు గోపాలరావు, గట్టు బుల్లయ్య, జన్ను నాగరాజు, ఈడే శ్రీనివాస్ పాల్గొన్నారు.

అలాగే కానూరులో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వైయస్సార్సిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవభక్తుని చక్రవర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు జ్యోతిరావు పూలే చూపిన మార్గం ఎంతో ఉన్నతమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడ్కో డైరెక్టర్ చిన్నారి,గోపికష్ణ, కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక ముగ్గుబజార్ వద్ద గల మహత్మా జ్యోతిరావ్ సావిత్రి పూలే విగ్రహాలకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఎఒ జి.టి నాయుడు, దళిత నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధకార్‌లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాయకులు గుళ్ళపల్లి ప్రభాకార్, కట్రక్టర్ వెంకటేశ్వరరావు, చింతలూరి సత్యనారాయణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే సమాజ సంస్కరణకు, స్త్రీ విద్యకు ఎంతగానో పాటుపడిన జ్యోతిరావు పూలే ఆశయాలను ఈనాటి పాలకులు, ,ప్రజలు నెరవేర్చాలని అక్కినేని నాగేశ్వర రావు కళాశాల విశ్రాంత చరిత్రోధ్యాపకులు కోగంటి గాంధీ బాబు పేర్కొన్నారు. గుడివాడ పట్టణ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో లంక సురేంద్ర అధ్యక్షతన గురువారం స్థానిక సిఐటియు భవనంలో జరిగిన సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సభలో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. కవులు వసుధ బసవేశ్వర రావు, కష్ణ కిషోర్, బి.వి.శ్రీనివాసరావు, ఏ.పి బిల్డింగ్ అండ్ కంస్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్ ,ప్రజా గాయకుడు పి . ప్రభుదాస్, సింగవరపు రాంబాబు, సింగవరపు రాజు, అవిర్నేని వెంకటేశ్వర రావు, చోడవరపు రూప తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పేదలకు విద్య నేర్పి, విద్య ద్వారా సంపద పెరుగుతుందని ని జ్యోతిరావు పూలే అన్నారని రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భుజంగా నాయక్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని కూడేరులో మహాత్మ జ్యోతిరావు పూలే కి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారికి చదువు నేర్పిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

కంకిపాడులోని టిడిపి కార్యాలయంలో...

కంకిపాడులో పూలమాల వేస్తున్న దేవభక్తుని చక్రవర్తి

గుడివాడలో...

బాల్య వివాహాలతో అనర్థాలపై ర్యాలీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : బాల్య వివాహాలు సామాజిక దురాచారమని వాటిని ప్రోత్సహించరాదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డలోని వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బాల్య వివాహరహిత భారత దేశ సాధన నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు బాల్య వివాహాల వల్ల చిన్నారులు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను వ్యతిరేకించడంతోపాటు వారిని ప్రోత్సహించరాదని సూచించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు మహిళా మండల ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంప్ శివాజీ వర్సిటీ

- రన్నర్స్‌గా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ
- తృతీయ స్థానంలో యూనివర్సిటీ ఆఫ్ కాలికట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 26వ తేదీ నుంచి జరుగుతున్న సౌత్ వెస్ట్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఓవరాల్ టీం ఛాంపియన్షిప్ ట్రోఫీని కొల్హాపూర్‌లోని శివాజీ యూనివర్సిటీ కైవసం చేసుకుంది. అలాగే రన్నర్స్‌గా విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నిలిచింది. ఇక కేరళలోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ మేరకు పోటీల నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ ఫలితాలను విడుదల చేశారు. ఇందులో బెస్ట్ లిఫ్టర్‌గా యూనివర్సిటీ ఆఫ్ ముంబైకి చెందిన క్రీడాకారిణి సౌమ్య దాల్వి కైవసం చేసుకున్నారు. అలాగే ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన క్రీడాకారిణి టి. రేణుక స్ట్రాంగ్ ఉమెన్ కేటగిరి అవార్డును సొంతం చేసుకున్నారు. విజేతలకు ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు, రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి గంగాధరరావు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరొక పోటీలో గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ పోటీల నిర్వహణకు మహిళలతోపాటు ఆయా యూనివర్సిటీల టీం మేనేజర్లు, టెక్నికల్ అఫీషియల్స్ సహకరించినందుకు అభినందించారు. పోటీల నిర్వహణ కార్యదర్శి క్రీడ నివేదికను సమర్పించారు. మూడు రోజులు జరిగిన ఈ పోటీలలో 365 మంది మహిళ క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారన్నారు. ముఖ్యంగా పోటీలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన టెక్నికల్ అఫీషియల్, మేనేజర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో క్రీడల నిర్వహణకు తోడ్పాటు అందించిన వీసీ, రెక్టర్, రిజిస్ట్రార్లకు కతజ్ఞతలు తెలియజేశారు.

గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణ ంలోని సుందరయ్య నగర్‌లో గురువారం భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసే పక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి 102 మందికి కొత్తగా కార్డులు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఉప కమిషనర మూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాయకులు సిహెచ్ భుజంగరావు, బి చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కే కరుణాకర్ రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభాదేవి

హింసకు వ్యతిరేకంగా పోరాడాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: నేడు సమాజంలో మహిళల పట్ల హింసకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ధైర్యంగా ముందుకు సాగాలని, మగపిల్లలైనా, ఆడ పిల్లలైనా ఒక్కటిగానే చూడాలని డాక్టర్ కోడే ప్రభాదేవి, రుహున్నీసా బేగం తెలిపారు. కేఎల్ రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. రావు నేతృత్వంలో గురువారం ప్రముఖ గైనకాలజిస్ట్, డాక్టర్ కోడె ప్రభాదేది, డాక్టర్ ఎండి రుహున్నీసా బేగం ఆధ్వర్యంలో మహిళల పట్ల హింసకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి ఆడ పిల్లల పట్ల విచక్షణరహితంగా గర్భస్రావాలని మొదలుకొని ఇంట్లో, బయట, స్కూల్లో, కళాశాలల్లో ఉద్యోగం చేసే ప్రదేశంలోనూ అన్నిచోట్ల హింసను వివిధ రూపాలలో ఎదుర్కొంటున్నారని అన్నారు. అటువంటి సందర్భాల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలి, ఏ విధంగా తప్పించుకోవాలి అనే విషయాలను కూలంకషంగా తెలిపారు. వారికి ఉన్న హక్కులు చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. రావు అధ్యక్షత వహించారు.

శ్రీనివాస్‌కు పరామర్శ

ప్రజాశక్తి-భవానీపురం: పుత్ర వియోగంతో బాధపడుతున్న ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్‌ను

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. గురువారం భవానీపురంలోని ఆకుల శ్రీనివాస్ స్వగృహానికి వచ్చిన ముద్రగడ అక్కడ ఆకుల కుమారుడు డాక్టర్ రాజకుమార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆకుల శ్రీనివాస్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

బైపాస్ రోడ్డును అభివృద్ధి చేయాలి : కృష్ణ

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక విద్యాధరపురం బైపాస్ రోడ్డు వెంబడి సర్వీస్ రోడ్లు, వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం వల్ల 45వ డివిజన్ అభివద్ధి చెందగలదని ఆ డివిజన్ టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. గురువారం డివిజన్లోని బాలాజీ కాలనీ వాసులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డు వెంట అనేకమంది కార్పొరేషన్‌కు ఏ విధమైన ట్యాక్సలు చెల్లించకుండా అనధికారిక వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, తద్వారా కార్పొరేషన్ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని చెప్పారు. బైపాస్ రోడ్డు వెంట ఉన్న ఆక్రమణదారులను తొలగించి ప్రజల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్డు, వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయడం మంచిదని వివరించారు. అలాగే బైపాస్ రోడ్డు సితార జంక్షన్ వద్ద అన్ని వసతులతో చక్కటి పార్కును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాలాజీ కాలనీకి చెందిన మహిళలు ప్రగతి, రఘున్నీ తదితరులు మాట్లాడుతూ కాలనీకి పడమర వైపు రోడ్డులో భారీ వాహనాలు రాకుండా గడ్డర్లను ఏర్పాటు చేయాలన్నారు. రాత్రివేళ కాలనీలోకి గంజాయి బ్లేడ్ బ్యాచ్ చొరబడి స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు.

మాట్లాడుతున్న మైలవరపు కృష్ణ

ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

- వికలాంగుల్లో మనోధైర్యాన్ని నింపేందుకే క్రీడల నిర్వహణ
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వికలాంగుల ప్రతిభ ముందు వైకల్యం చిన్నబోతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలలను కలెక్టర్ ప్రారంభించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యమనేది మనిషికే గాని మనస్సుకు కాదన్నారు. వికలాంగులకు అవసరమైన తోడ్పాటును అందిస్తే ఎటువంటి విజయాలనైన సాధించగలుగుతారన్నారు. వికలాంగుల్లో దాగి ఉన్న

ప్రతిభను వెలికితీయడంతో పాటు మానసిక స్థైర్యాన్ని నింపేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వి.కామరాజు మాట్లాడుతూ వికలాంగులకు జిల్లా స్థాయిలో జూనియర్, సీనియర్, మహిళలు, పురుషుల విభాగాలలో చెస్, క్యారమ్స్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, రన్నింగ్, ట్రై సైకిల్ రేస్, షాట్పుట్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 300 మందికి పైగా వికలాంగులు విభిన్న పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. వివిధ పోటీల్లో విజయ మేరి స్కుల్ నుండి బిందు శ్రీ, స్టువర్ట్, యశ్వంత్, మధుశ్రీ, అపర్ణ , భవ్యశ్రీ, సంజయ్, బాలుర వసతి గృహానికి చెందిన ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, ఉయ్యూరులోని శిరిష రిహరిలిటీషన్ సెంటర్‌కు చెందిన గిరిష, సాయి మురళి, శివ ప్రసాద్, మహేష్, విజయ్, మదిన స్కూల్‌కు చెందిన నిహారిక, వైష్ణవి, యాకోబు, ఫణి కుమార్, మడోన కాలెజ్ నుండి హరిష రేష్మ, నాగ సుధ, హేమంత్, చందు, గోపిచంద్, మురరి విజయం సాధించారు.

10 నుంచి కెబిఎన్‌లో కృష్ణా తరంగ్

పోస్టర్‌ను విడుదల చేస్తున్న బసవేశ్వరరావు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు, మనోవికాసం కలిగించేందుకు కృష్ణా తరంగ్ 2024 పేరుతో యూనివర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఏటా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎంవి. బసవేశ్వరరావు చెప్పారు. ఈ ఏడాది పోటీలు డిసెంబరు 10,11, 12 తేదీల్లో విజయవాడ, పాతబస్తీలోని కె.బి.ఎన్. కళాశాలలో జరుగుతాయని చెప్పారు. కృష్ణా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. మ్యూజిక్, డ్యాన్స్, లిటరరీ ఈవెంట్స్, థియేటర్ ఆర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ అనే ఐదు విభాగాల్లో పోటీలు జరుగుతాయి. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు వివరాలకు 9951167965 నంబరులో సంప్రదించవచ్చునని చెప్పారు. యూనివర్సిటీ స్థాయి విజేతలను త్వరలో జరగనున్న సౌత్ జోన్ లెవల్ పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ వివరాలతో కూడిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెబిఎన్ కాలేజీ సెక్రటరీ డాక్టర్ టి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి, కృష్ణా తరంగ్ కో- కన్వీనర్ డాక్టర్ కె. రామకృష్ణ, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదుగురు లబ్ధిదారులకు ఆర్థిక సాయం మంజూరయ్యాయి. ఆ చెక్కులను గురువారం టిడిపి మండల అధ్యక్షులు రామినేని రాజశేఖర్ (రాజా) ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్, సుబ్బారావు, అవిటి రాజేశ్వరరావు, గౌరనేని పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి : ఎంపి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సిఎస్) అదనంగా పది పడకల తల్లీబిడ్డల ఆరోగ్య, సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, శిశువులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, ఇతర మౌళిక సౌకర్యాల పెంపు, వాటికి కావాల్సిన నిధులను నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ద్వారా మంజూరు చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ గురువారం లోక్ సభలో రూల్ 377 కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. నవంబర్ 5వ తేదీ ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన దిశ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖతో జరిపిన సమీక్షలో ఈ విషయాలు గుర్తించినట్లు తెలిపారు. విజయవాడ పార్లమెంట్‌లోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిధిలో మొత్తం జనాభా సంఖ్య 11,35,129 వుండగా, ఇందులో గర్భిణీ స్త్రీల సంఖ్య 17,624, శిశువుల నమోదు 15,247గా ఉంది. ఈ ఆసుపత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు సురక్షితంగా, సమర్థవంతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు వంద శాతం మెరుగైన సేవలను అందించడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ అంశాన్ని త్వరగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

క్యూలైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో డిసెంబర్ 21 నుండి 25 తేదీ వరకు జరగబోవు భవానీ దీక్షా విరమణలు పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికుల సౌకర్యార్థం గురువారం కేనాల్ రోడ్ వద్ద ఉన్న వినాయక స్వామి గుడి నుండి క్యూ లైన్ల ఏర్పాట్ల కార్యక్రమ పనులు ప్రారంభించారు. ఆలయ ఈవో కె.ఎస్. రామారావు సమక్షంలో వైదిక సిబ్బంది అమ్మవారికి పూజలు నిర్వహించి, వినాయక స్వామి వారి గుడి నుండి క్యూ లైన్ పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం ఘాట్ రోడ్ ఓం టర్నింగ్ వద్ద నుండి కూడా పూజలు నిర్వహించి, క్యూ లైన్ పనులు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈఈ టి.వైకుంఠరావు, దుర్గగుడి సిబ్బంది పాల్గొన్నారు.

క్యూలైన్ పనులను ప్రారంభిస్తున్న ఇఒ

పథకాలకు పోస్టల్ అకౌంట్ అవసరం లేదు

- కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రభుత్వ పథకాల కోసం డిబిటిలో నమోదై ఉంటే అటువంటి వారికి ప్రత్యేకంగా పోస్టల్ అకౌంట్ అవసరం లేదని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. గత కొద్ది రోజులుగా పోస్ట్ ఆఫీస్ ద్వారా అకౌంట్ తీసుకుంటే పథకాలు మంజూరవుతాయనే ప్రచారంతో వందలాది మంది పోస్ట్ ఆఫీస్‌కు పెద్దఎత్తున తరలి వెళ్తున్న విషయమై గురువారం సంబంధిత వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న పోస్ట్‌మాస్టర్ విజయవాడ డిపార్ట్మెంట్ వారిని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు కలిసి విచారించడం జరిగింది. ప్రభుత్వం వివిధ పథకాలు కోసం లబ్ధిదారులు డిబిటిలో నమోదై ఉంటే అటువంటివారు ప్రత్యేకంగా పోస్టల్ అకౌంట్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని డిబిటి అకౌంట్స్ లేని లబ్ధిదారులు ఎవరైనా పోస్టల్ డిపార్ట్మెంట్ వారు ద్వారా అకౌంట్స్ తీసుకోవచ్చని సీనియర్ పోస్ట్మాస్టర్ విజయవాడ జిపిఓ. రావూరి పణి ప్రసాద్ తెలియపరిచారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సత్యబాబు తెలిపారు. అలాగే రాఘవరెడ్డి రోడ్‌లో పోస్ట్ బాక్స్ శిథిలా వ్యవస్థకు చేరి విరిగిపోయిన దాన్ని మార్పు చేయాలని కోరడం కూడా జరిగింది. మార్పు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విషయమై పబ్లిక్ రిలేషన్ ఇన్స్పెక్టర్ ఏలూరు హనుమంతరావుకి ఆదేశాలు జారీచేశారు.

వన్‌టౌన్ పోస్ట్‌మాస్టర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.